# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## చిత్తూరు | తిరుపతి

శనివారం | 05 ఏప్రిల్ 2025 | పేజీలు 11


## వైభవంగా తిరుపతి శ్రీ కోదండరాముడి చక్రస్నానం

### ముగిసిన బ్రహ్మోత్సవాలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం ఉదయం కపిలతీర్థంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించారు. రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ముందుగా ఉదయం 7.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు పల్లకిలో కపిలతీర్థానికి వేంచేశారు. ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయ మండపంలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకాలు అందుకుని

-మిగతా 2లో

### జిల్లాలో 150 కోట్లతో ఎంజి ఎన్ఆర్‌జిఎస్

## పనులు చేపట్టనున్నాం

- ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ నీటి మట్టం పెంపుకు చర్యలు
- ఎస్సీ, ఎస్టీ హ్యాబిటేషన్స్‌లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు
- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.150 కోట్లతో మెటీరీయల్ కాంపొనెంట్ పనులను చేపట్టనున్నామని, అభివృద్ధి పనుల మంజూరులో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సూచనలు, అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా ఫారం పాండ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ను అనుసరించి జిల్లాలో 50 శాతం ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా గుర్తించడం

-మిగతా 2లో

## అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

- తిరుపతి డ్వామాపిడి శ్రీనివాసు ప్రసాద్
- తప్పుల తడకగా మస్తర్లు
- రూ.5లక్షల 10,892 అవినీతి
- ఉపాధి హామీ పథకంలో అక్రమాలు..
- కూలీల కష్టాన్ని దోచుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్
- అధికారులు క్షేత్ర సహాయకులు, కుమ్మక్కు
- చర్యలు తప్పవన్న డ్వామా పీడీ శ్రీనివాసు ప్రసాద్



**ఓజిలి, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు, అధికారులకు అక్రమార్కులకు ఆదాయవనరుగా మారింది. గ్రామం వదిలి వెళ్లిన వారు, దూర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారి పేర్లు, ఉద్యోగస్తులు, కూలీ పని ఎరుగని వారి పేర్లు, మంచాన పడ్డ వారి పేర్లనూ మస్టర్లలో చేర్చి హాజరు వేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదంటూ కష్టపడి పనిచేస్తున్న వారు ఆవేదనకు గురవుతున్నారు. ఈ అవినీతి బాగోతాన్ని స్వయంగా సామాజిక తనిఖీలు తిరుపతి డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ తెలియజేశారు. ఓజిలి మండలంలో గతేడాది నుంచి ఈ ఏడాది వరకు చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయి. వృద్ధులకు, వికలాంగులకు,పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ప్రవేట్ ఉద్యోగులకు , ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతర గ్రామాలకు వలస వెళ్లిన వారు ఉపాధి పనులు చేసినట్లు తప్పుడు మస్తర్లు వేసి రూ. 5 లక్షల పదివేల ఎనిమిది వందల తొంబై రెండు రూపాయలు అవినీతికి పాల్పడ్డారు. మండల అధికారులు, మేట్లు, క్షేత్ర సహాయకులు, కూలీలు కుమ్మక్కైనట్లు తేలింది. ఉపాధి పనులపై మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనికీలో ఈ అక్రమాలు వెలుగుజూశాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులలో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తిరుపతి డ్వామాపీడీ శ్రీనివాసు ప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం ఓజిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన ఉపాధి పథకంలో 2023-2024 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు.సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ కు సామాజిక తనిఖీ బృందం పనులు, వేతనాల చెల్లింపులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ

-మిగతా 2లో

### నేడు భారత ప్రధాన న్యాయమూర్తి

## తిరుపతి జిల్లాకు రాక

జిల్లా కలెక్టర్, ఎస్పీ హర్ష వర్ధన్ రాజుతో కలిసి బందోబస్తు పై సమీక్ష



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** గౌరవ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఈనెల 5, 6 తేదీలలో రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈనెల 5న మధ్యాహ్నం 2గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకొని తిరుపతి నందు స్వల్ప విశ్రాంతి అనంతరం రాత్రి 8 గంటలకు తిరుమల చేరుకుని రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు 6వ తేదీ ఉదయం సుప్రభాత సేవలో తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని, మధ్యాహ్నం 2.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి ఢిల్లీ తిరుగు ప్రయాణం కానున్నారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో

-మిగతా 2లో

### దీపం.2 పథకం ద్వారా

## ఉచిత గ్యాస్ సిలిండర్‌ను పంపిణీ

▸ మంత్రి నాదెండ్ల మనోహర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అమలపరిచే సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన దీపం - 2. పథకము ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి స్థానిక తిరుపతి పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయలు వీధిలో ఉన్న చిన్న ఈశ్వరమ్మకు దీపం 2. పథకము ద్వారా ఉచిత గ్యాస్ ను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు, రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీధర్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ,పలువురు అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల.. వెంకటగిరి ఆకస్మిక పర్యటన



**వెంకటగిరి, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని యాతలూరులో పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మికంగా పర్యటన చేశారు. యాతలూరులోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రైతులకు భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో మీ ముందుకు వచ్చామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రాబోయే సీజన్‌లో రాష్ట్రంలో రైతుల దగ్గర నుంచి సుమారు 56వేల లక్షల మెట్రిక్ టన్నులు దాన్యం కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని, ఇప్పటికే రైతుల ఖాతాల్లో 8000 కోట్లు నగదు జమ చేశామని నాదెండ్ల పేర్కొన్నారు. జిల్లాలో 376 రైతు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి 74 వేల మెట్రిక్ టన్నులు దాన్యం కొనుగోలు చేశామని, సుమారు 7000 మంది రైతులకు 151 కోట్ల రూపాయలు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం లెక్కలు చూస్తే ఖరీఫ్ సీజన్లో జిల్లాలో కేవలం 6 మంది రైతులకే సహాయం అందించారని

-మిగతా 2లో

## నేడు భారత ప్రధాన న్యాయమూర్తి తిరుపతి జిల్లాకు రాక

(మొదటి పేజీ తరువాయి)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఈనెల 5న ఉదయం 10.10 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని రాత్రికి తిరుమలలో బస చేస్తారని, 6వ తేదీ ఉదయం సుప్రభాత సేవలో తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కానున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ హర్ష వర్ధన్ రాజుతో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు అధికారులకు సూచిస్తూ ప్రోటోకాల్, బందోబస్తు, కాన్వాయ్ ఏర్పాట్లు అన్నీ పక్కాగా ఉండాలన్నారు.

## నేడు జిల్లాకు సోము వీర్రాజు రాక



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా క్షేత్రమైన చిత్తూరుకు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు విచ్చేస్తున్నట్లు చిత్తూరు జిల్లా మాజీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు కొల్లా ఓ ప్రకటనలో తెలిపారు. బిజెపి ఎమ్మెల్సీగా ఎంపికైన సందర్భంగా చిత్తూరు నగరం లోని పివికేఎన్ డిగ్రీ కాలేజ్ ఎదురుగా ఉన్న స్వాగత్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సోమువీర్రాజుకు అభినందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తదితరులు విచ్చేస్తున్నారు.

## భూ రీసర్వే క్యూ ఆర్ కోడ్‌తో పట్టాలు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, మడిబాక గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాయపనేని మల్లికార్జున నాయుడు ప్రభుత్వం సరికొత్త సంచలన నిర్ణయానికి శ్రీకారం చుట్టనుందని దాంతో మీ భూమి సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. భూములు ఉన్న రైతులు, సాధారణ ప్రజలకుఇది భారీ గుడ్ న్యూస్ అన్నారు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఉపయోగపడే తీపి కబురు చెప్పిందన్నారు. సాధారణంగా ఏప్రభుత్వాలు ఉన్న ఏ అధికారులు ఎన్ని పనులు చేసిన ఆయా రాష్ట్రాలలో భూములు సమస్యలను మాత్రం ఎలాంటి పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదు. ఏర్పేడు మండల సర్వేయర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఈ నెల నుంచి పూర్తిగా భూములను రీ సర్వే చేయాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. అంతేకాదు ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసిందని కలెక్టర్లకు ఎన్డీఏ ప్రభుత్వం తెల్పిందన్నారు. మడిబాక గ్రామపంచాయతీ సర్పంచ్ కడివెళ్ళ చంగల్ రాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు సర్వే గ్రూపులో అధికంగా భూ సమస్యలే ఎక్కువ ఉన్నాయన్నారు. ఎన్డీఏ కూటమిద్వారా ఈ నెల నుంచి భూములను గ్రామస్థులు దగ్గరుండి రీసర్వే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లోఏర్పేడు మండల సర్వేయర్,ఆర్ ఐ,మండల వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



**కుప్పం, మేజర్‌న్యూస్** : కుప్పం పరిసర ప్రాంతాలలో దొంగ తనాలు జరుగుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని గుడ్లనాయనపల్లి గ్రామంలో సర్పంచ్ ఝాన్సీ గిరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజలకు దొంగతనాల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. దొంగతనాలు అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రధానంగా ప్రజలు బయట ఊర్లకు వెళ్ళినప్పుడు తమ ఇంటి పరిసరాలలో భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసులకు ముందస్తు సమాచారం అందించాలని, వ్యాపార కేంద్రాలు, అంగళ్ల వద్ద భద్రత ఏర్పాట్లను పటిష్టంగా చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం, ముఖ్యంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన డిజిటల్ లాక్ వాడడం వంటివి దొంగతనాలను అరికడుతుందన్నారు. డిజిటల్ లాక్ ను దొంగలు తెరవడానికి ప్రయత్నం చేసిన వేల అలారం మోగుతుందని, దాంతో చుట్టూ ప్రక్కల ప్రజలు అప్రమత్తం అయ్యి, దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తుకు పునాది..



తిరుపతి ఎడ్యుకేషన్మే,జర్ న్యూస్ : సంస్కృతి,సాంప్రదాయం,క్రమశిక్షణ వంటి విలువలతో కూడిన విద్య ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని సాహితీ వేత,విశ్రాంత అధ్యాపకరాలు గంగవరం శ్రీదేవి అన్నారు.గౌతమ్ టాలెంట్ స్కూల్ 27 వార్షికోత్సవం మహతి కళాక్షేత్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాహితీ వేత్త,విశ్రాంత అధ్యాపకరాలు గంగవరం శ్రీదేవి,గౌతమ్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు,శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పురాతన కాలం నుంచి గురు శిష్యుల అనుబంధంకు చాలా విలువ ఉంది,అలాంటి గురు శిష్యుల సమ్మేళనం సాగిన విద్యాలయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

పథకం ద్వారా నిర్వహిస్తున్న పనులలో ఉపాధి హామీ సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసు కోవడమే కాకుండా సొమ్మును రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు.అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ,అపరాధరుసుము పెనాల్టీ రూపంలో 1,53 వేల రూపాయలు, అలాగే రికవరీ రూపంలో 3లక్షల 57 వేల 92 మొత్తంగా ఐదు లక్షల 10వేల 892 వేసినట్లు తెలిపారు.ఎక్కడైనా కూలీలు పనులకు రాకుండా వచ్చినట్లు మస్టర్ వేస్తే క్షేత్ర సహాయకులపై చర్యలు తప్పవన్నారు. అలానే ఉపాధి పనులను పర్యవేక్షించే సిబ్బంది ప్రతి రోజూ పనులను పరిశీలించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగం తొలగించడం జరుగుతుందని ఈ సామాజిక తనిఖీలో సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల.. వెంకటగిరి ఆకస్మిక పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఆరుగురు రైతులు దగ్గర 12 లక్షల రూపాయలు ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు కూడా కట్టలేదని వైసిపి పార్టీపై విమర్శలు చేశారు. గత ప్రభుత్వంలో రైతులను దగా చేసి బటన్ నొక్కాం అని చెప్పుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిగ్గుపడాలని నాదెండ్ల ఆరోపణలు గుప్పించారు. పారదర్శకంగా, నిజాయితీగా, రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరెని శ్రీనివాసులు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్....సబ్ కలెక్టర్, వెంకటగిరి, బాలయపల్లి, డక్కిలి మండలాల తహసీల్దార్ లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుపతి శ్రీ కోదండరాముడి చక్రస్నానం

(మొదటి పేజీ తరువాయి)

ప్రసన్నులయ్యారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు ఆ తరువాత అక్కడినుండి స్వామివారు శ్రీ గోవిందరాజస్వామి ఉన్నత పాఠశాలలోని పి.ఆర్ తోటకు వేంచేశారు. సాయంత్రం అక్కడి నుండి బయలుదేరి తీర్థకట్ట వీధి, కోటకొమ్మల వీధి, కొత్తవీధి మీదుగా శ్రీకోదండరామాలయానికి చేరుకుంటారు. మధ్యలో శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయం, శ్రీవైఖానసాచార్యుల ఆలయంలో ఆస్థానం నిర్వహించనున్నారు రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు ధ్వజావరోహణ ఉత్సవంతో శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిసంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## జిల్లాలో 150 కోట్లతో ఎంజి ఎన్ఆర్‌జిఎస్ పనులు చేపట్టనున్నాం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని, భూగర్భ జల వనరులు జిల్లాలో 50 శాతం మండలాలలో తగ్గడాన్ని గుర్తించామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్ ల నిర్మాణం చేపట్టి భూగర్భ నీటి మట్టాన్ని పెంచడానికి చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా 2025-26 సం.నికి జిల్లాలో 13,000 ఫారం పాండ్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఒక్కో ఫారం పాండ్ నిర్మాణానికి రూ.40 వేల నుండి రూ.60 వేల వరకు ఖర్చు అవుతుందని, ఒక ఫారం పాండ్ ద్వారా ఒక లక్ష లీటర్ల నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జల మట్టాన్ని పెంచవచ్చునన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3,253 ఫారం పాండ్ల నిర్మాణాలను ప్రారంభించి 1,400 ఫారం పాండ్ల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.79 కోట్లతో 1,605 పనులు చేపట్టి ఇప్పటి వరకు1,326 పనులు పూర్తి చేశామని, ఇందుకు సంబంధించి రూ.25 కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు - వేలూరు, యాదమరి- చిత్తూరు రోడ్ పనులు, పలమనేరు నియోజకవర్గంలో బిటి రోడ్ల నిర్మాణం, 25 స్కూల్ కాంపౌండ్ పనులు పురోగతిలో ఉన్నవన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంజిఎన్ఆర్ ఈ జి ఎస్ కింద రూ.150 కోట్లతో బిటి రోడ్లు, సిసి రోడ్లు, కాలువలో పూడికతీత పనులను చేపట్టనున్నామని, దీనితో పాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక ఆట స్థలం ఉండాలన్న ఉద్దేశ్యంతో అవసరాన్ని మేరకు రూ.8 లక్షలతో ఆట స్థలం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులు మంజూరుకు ఎంఎల్ఏలు, ఎంఎల్సీల సూచనలు, అభ్యర్థనను పరిగాణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. చెరువులకు నీరు చేరే ప్రధాన కాలువలలో పూడికతీత పనులు చేపట్టి వర్షాకాలంలో నీటిని నిలువ చేసే కార్యక్రమం చేపట్టానున్నామన్నారు. ఎస్సి, ఎస్టి హ్యాబిటేషన్స్‌లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడతామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో డ్వామా పిడి రవికుమార్ పాల్గొన్నారు.

## పాస్టర్ బౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళి

**సత్యవేడు, మేజర్ న్యూస్:** నారాయణవనం మండలం పాల మంగళం హరిజన వాడకు చెందిన ఫాస్టర్ కాటయ్య శుక్రవారం మరణించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మధ్యాహ్నం పాలమంగళం హరిజన వాడలోని కాటయ్య స్వగృహానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మండలంలోని తుంబూరు చర్చిలో ఫాస్టర్‌గా కాటయ్య సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే స్మరించుకున్నారు.





## నూతన గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో సాధన రవిబాబు. సాధన సుజాత నూతన గృహ ప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ మూర్తి, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న, నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, ఆశ కిరణ్, ముని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలో ఇంటి పట్టాల కోసం భారత సిపిఐ ఆధ్వర్యంలో 23 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న కన మనం బేడు రెవిన్యూ అధికారులు మొండివైకరి విడనాడి బడుగు బలహీన వర్గాల చెందిన వారికి రెవిన్యూ అధికారులు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని బుచ్చినాయుడు కండ్రిగ మెయిన్ రోడ్ లో రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కనమనంబేడు రెవెన్యూ లేక దాఖలలో ఉన్న సర్వే నెంబరు 252,253,254 ఉన్న భూమిని భూ బకాసూరులు స్వాధీన పరుచుకుంటే రెవిన్యూ అధికారులు చోద్యం చూడడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా విడిచిపెట్టి దళితులకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శన చేసిన కలికిరి పాలటెక్నిక్ కాలేజ్ డిప్లొమా విద్యార్థులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని శీగలపల్లి గ్రామంలో రైతు జి.కృష్ణమూర్తి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని అన్నమయ్య జిల్లా, కలికిరి పాలటెక్నిక్ కాలేజ్ డిప్లొమా విద్యార్థులు సందర్శించారు. సందర్శించి వాళ్లకు ఎటిఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, గురించి, కషయాలు, ద్రావణలు గురించి, దేశవాలి రకాల విత్తనాల గురించి బయోడైవర్సిటీ పంటలు గురించి విద్యార్థులకు తెలిపారన్నారు. అలాగే ఈ బూతాపం కావడానికి కారకులు మనమే, దీన్ని తీర్చిదిద్దే బాధ్యత కూడా మనదేనన్నారు. ఈ విజిట్‌లో భాగంగా చిత్తూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ రీసెర్చ్ టీమ్ నెంబర్స్: స్టేట్ టిమాటిక్ పాయింట్ పర్సన్ పుష్పా మేడం, డిస్టిక్ పాయింట్ పర్సన్ దివ్య మేడం, విద్యార్థులకు సైన్స్ గురించి తెలిపారు. కార్యక్రమంలో కాలేజ్ పరిశోదుకులు, పార్మర్ సైన్టిస్తులు హాజరయ్యారు.

## మంత్రి నాదెల మనోహర్‌కు సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు, జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, పూజ్యులు, పెద్దలు నాదెండ్ల మనోహర్ విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ గన్నవరంలో మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జి, రాయల దక్షిణ కోస్తా జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ యుగంధర్.

## వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

- డీసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటు గారి భాస్కర్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా పోటుగారి భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ బిల్లు రాజ్యాంగంలోని నిబంధనలను నీరుగార్చే విధంగానూ, మైనారిటీలను కించపరిచే విధంగానూ ఉందని విమర్శించారు. వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను తొలగించే విధంగా ఉందని అన్నారు. సోదర భావంతో నడుస్తున్న భారతదేశాన్ని విభజించే విధంగా ఉందన్నారు.

## మలేరియా బాధితులకు చేయూత



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మలేరియా బాధితులకు చేయూత సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాలను తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి. ఈ సందర్భంగా మలేరియా అధికారి మాట్లాడుతూ47, మంది ఫైలేరియా బాధితులకు, ప్రభుత్వ తరపున చేయూత అందిస్తున్న, 5 రకాల వస్తువులు, ఇవ్వడం జరిగినది, 1, ప్లాస్టిక్ టబ్ 2, టవల్, 3, సోప్, 4, ఆయింట్మెంట్, 5, మగ్గు , జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ గుడిపాల ఆసుపత్రి నందు వస్తువులు పంపిణీ చేయడం జరిగినది , అదేవిధంగా ఫ్రైడే ఫ్రైడే, కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిఎంఓ ఈ కార్యక్రమంలో, గుడిపాల వైద్యాధికారి డాక్టర్ సంధ్య, శివ సుబ్రహ్మణ్యం సబ్ యూనిట్ ఆఫీసర్ నారాయణ,విజయ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు ఘన స్వాగతం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శుక్రవారం తిరుమల శ్రీవారి దర్శనార్థం హైదరాబాదు నుండి ఇండిగో విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గమున తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## ఎంపీడీవోకు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం ఎంపీడీవోగా పురుషోత్తం బాధ్యతలు చేపట్టడం పట్ల వెదురుకుప్పం జడ్పిటిసి సభ్యులు చలం పాల్యం సుకుమార్ ఆధ్వర్యంలో సన్మానించి సత్కరించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పిటిసి ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో ఏవో నాగమణి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సుధారాణి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాగన్న పల్లె పంచాయతీ ముడి బాపనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ డిటి సుధారాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఓపి సేన్సెస్ ఐ ఎల్ ఆర్ కో ల్డ్ చైన్ మెయింటెనెన్స్ కచ్చితత్వంతో ఉండాలని ఆసుపత్రి లోకాన్పులు ఎక్కువ చేయాలనిఅన్ని రకాల లాబ్ పరీక్షలు తప్పక చేయాలని ఫార్మసీ నందు అన్ని రకాల మందులు అప్డేట్ చేయాలని వడదెబ్బ వడగాలుపులపై విపులంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని జాతీయ ఆరోగ్యకార్యక్రమాల రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ డాక్టర్ నవీన్ తేజ్ రాయి సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా జాతీయ మహా సభలు జయప్రదం చేయండి

- శ్రీకాళహస్తి తపాలా ఉద్యోగుల సంఘ నేతలు




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో 6వ తేదీ నుంచి 8 వతేదీ వరకు అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్ట్ మెన్, ఎంటీఎస్ రాష్ట్ర శాఖ మహా సభలు శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం స్థానిక రిసెప్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.మురళీ, ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్ బాబు తెలిపారు. పట్టణంలోని మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఈ మహాసభలు జరుగనున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇక్కడ నిర్వహిస్తున్న మహాసభలకు అత్యంత ప్రాధాన్యత సంతరించు కుందన్నారు. అఖిల భాతర తపాలా సంఘానికి సంబంధించిన ప్రముఖ నాయకులు ఈ సభలకు విచ్చేస్తున్న నేపథ్యంలో పలు కీలక అంశాలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించే అవకాశం ఉండడం ఆ ప్రాధాన్యతకు కారణంగా పేర్కొన్నారు. తపాలా శాఖను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందులో భాగంగా మాజీ క్యాబినేట్ కార్యదర్శి టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో టాస్క్ పోర్స్ కమిటీని కూడా వేసిందన్నారు. లాభదాయకమైన పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, స్పీడ్ పోస్ట్, పార్సిల్ వంటి విభాగాలను కార్పొరేట్ చేయడానికి ప్రత్యేక విభాగాలను నియమించినట్లు తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ ఎన్ఎఫ్ పీఈ, అనుబంధ సంఘాలు సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కరోనా కాలంలో రైతులు నిర్వహించిన సమ్మెకు మద్దతు తెలిపి వారికి ఆర్థిక సహయం అందించారనే నెపంతో ఎన్ఎఫ్ పీఈ గుర్తింపును రద్దు చేసిందన్నారు. దీనిపై జార్ఖండ్ హైకోర్టు స్టే ఇచ్చినా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని చెప్పారు. ఇదివరకు ఎప్పుడూ లేనివిధంగా అధికారులు, ఉద్యుగులపై పనిభారం పెంచుతూ టార్గెట్లను విధిస్తూ వేదింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పలు రకాలుగా ఉద్యోగులను వేదింపులకు గురిచేస్తూ రావాల్సిన రాయితీలను రాకుండా నిలిపివేస్తున్నారని చెప్పారు. తపాలా ప్రైవేటీకరణలో భాగంగా పీవోఎస్ బీ ఖాతాలను ఐపీపీబీకి మళ్లించడం ద్వారా చిన్న మొత్తాల పొదుపు విభాగం పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతిలో వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగుల సంఘం రిసెప్షన్ కమిటీ చైర్మన్ ఖుర్షిద్ బేగం, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, ఏఐపీఈయూ గ్రూప్ సీ తిరుపతి డివిజన్ అధ్యక్షులు వై.శేషాద్రి, కార్యదర్శి మధుబాబు, శ్రీకాళహస్తి బ్రాంచి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఏఐజీడీఎస్ యూ డివిజన్ కార్యదర్శి కె.నాగయ్య, నాయకులు కిషోర్, రూపేష్, మునస్వామి నాయక్, కిరణ్ కుమార్, సత్యనారాయణ, బాలాజీ ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంతున్న విద్యార్థులకు కుప్పం ఇంజినీరింగ్ కాలేజి, విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల మేనేజిమెంట్ అందరూ కలిసి వారి దాతృత్వం చాటుకొని వారికీ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో బి.టెక్ నాల్గవ సంవత్సరం చదువుచున్న ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థులు పి.లోకేష్, ఎస్‌డి చందులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగిందని అన్నారు. విద్యార్థి లోకేష్ ఎఎంసి



హాస్పిటల్ జయనగర్, బెంగళూరు నందు విద్యార్థి ఎస్‌డి చందు మెడిట్రైడ్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, తుముకూరు రోడ్, బెంగళూరు నందు చేరి వైద్య చికిత్సలు పొందుతున్నారని తెలిపారు. ఇప్పటికే వీరి వైద్య ఖర్చులకు సుమారు ఆరు లక్షలవరకు ఖర్చుకు పైగా ఖర్చు చేయడం జరిగింధని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వీరిని ఆదుకోవడానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల మేనేజిమెంట్ కలసి సుమారు 1,70,225 రూపాయలు విరాళంగా సేకరించారు. ఇందులో పి. లోకేష్‌కు రూ.1,00,150లు, ఎస్.డి చందు కు రూ.70,105లను విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్, వైస్ చైర్మన్ డా న. సునీల్ రాజ్‌లు విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్ రూపంలో అందజేసి విద్యార్థులు త్వరగా కోలుకొంటారనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకరబాబు, వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్ . భాస్కరన్, ఆర్ డి డైరెక్టర్ డా.జి.ఎన్.కోదండ రామయ్య, విభాగాధిపతులు, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ పంటలో నమోదు చేసిన పట్టాదారు పాసు బుక్కు కలిగిన రైతులు అర్హులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మండల రైతులకు2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ కార్యాలయం నందు వ్యక్తిగత రైతులకు అందుబాటులో ఉన్నాయి. ఈ పథకం కింద మండలానికిరూ: 9 లక్షలు ఎస్. ఎం. ఎ.ఎం బడ్జెట్ (ఎస్సీ -17 శాతం, ఎస్టి 8 శాతం ) క్రింద కేటాయించబడినది. ఈ క్రింద స్ప్రేయర్లు, పనిముట్లు 50 శాతం సబ్సిడీ లేదా ఎస్. ఎం. ఏ. ఎం మార్గదర్శకాలలో పేర్కొన్న గరిష్ట పరిమితికీ లోబడి పొందవచ్చును. ఈ పథకం పొందడానికి అర్హత వివరాలు ఎస్సీ,ఎస్టీ మహిళ సన్న చిన్న కారు రైతులు అర్హులు గత ఐదు సంవత్సరాలలో వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ ఉపయోగించుకొని రైతులు, ఈ పంటలో నమోదు చేయబడిన పట్టాదారు పాసు బుక్కు కలిగిన రైతులు అర్హులు, కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏవో సంధ్య కోరారు.

## పాడి ఆవుల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రెండు పాడి ఆవుల యూనిట్ పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మకండ్రిగ పశు వైద్య అధికారి జయ కిషోర్ అన్నారు. శుక్రవారం ఆయన రామచంద్రపురం మండలంలో విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తి కలిగిన తాడి రైతులు సంబంధించిన రైతు సేవ కేంద్రాలలో పశు సంవర్ధక శాఖ సహాయకులను సంప్రదించాలన్నారు. తమ పేర్లు వెటర్నరీ అసిస్టెంట్‌కు అందించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలానే ఎనర్జీ ఎస్‌లో బహువచక పశుగ్రాస నీటి వసతి కలిగిన పాడి రైతులు వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## అధిక ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటి డెమో కిరణ్ కుమార్ వడదెబ్బ ఇతర ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నందువలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గుంటలు వరకు ఎండకు తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంల లోపే చూసుకోవాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణగా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే మాంసాహారం తగ్గించి శాఖాహారం అధికంగా తీసుకోవాలన్నారు. పుచ్చకాయలు, దోస కాయలు వంటి శరీరానికి చలువ చేసే పండ్లుతో బాటు పండ్ల రసాలు తీసుకుంటే మంచిదన్నారు. పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు కారణాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు.

# తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్‌కి జాతీయ ప్రాముఖ్యత, హోదా ఇవ్వండి

## – పార్లమెంటులో తిరుపతి ఎంపీ గురుమూర్తి డిమాండ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా పరిగణించాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు మంజూరు చేస్తుందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాల అభివృద్ధికి, నూతన పరిశోధన ప్రయోగశాలలు, వైద్య పరికరాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తారని అన్నారు. ఇందుకోసం గతంలో పలు మార్లు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రిని కలిసి ప్రతిపాదనలు అందజేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తారు.



ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్‌గా గుర్తింపు పొందడానికి అవసరమైన అర్హత ప్రమాణాలు, గత ఐదు సంవత్సరాలలో ఇలా గుర్తింపు పొందిన ఆరోగ్య సంస్థల జాబితా వివరాలు తెలుపవలసినదిగా కోరారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి గుర్తింపు కోసం ప్రభుత్వానికి ఏవైనా ప్రతిపాదనలు అందాయా, అలా అందినట్లయితే హోదాను మంజూరు చేయడానికి పరిగణలోకి తీసుకొందా, గుర్తింపును మంజూరు చేయకపోవడానికి గల కారణాలు తెలుపగలరు అని ఎంపీ గురుమూర్తి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాదనం ఇచ్చారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా లేదా పాక్షికంగా నిధులు సమకూర్చే విదంగా శాస్త్రీయ, సాంకేతిక విద్యాసంస్థలను పార్లమెంట్ చట్టం ద్వారా జాతీయ ప్రాముఖ్యత హోధా కలిగిన సంస్థగా ప్రకటించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ విదంగా ఎయిమ్స్, ఐఐటిలు, ఎన్ఐటిలు వంటి మొదలగు సంస్థలు "జాతీయ ప్రాముఖ్యత గల విద్యా సంస్థలు"గా పార్లమెంట్ చట్టం ద్వారా అధికారికంగా గుర్తింపు పొందతాయని తెలిపారు. తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ జాతీయ ప్రాముఖ్యత హోదా గుర్తింపు కోసం ప్రతిపాదనలు అందాయని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిశీలనకు పంపామని తెలియజేశారు. కానీ స్విమ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన సంస్థ అని, ఈ హోదా కోసం పార్లమెంటులో చట్టం చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. వరుసగా 2020, 21, 24 సంవత్సరాలలో తమిళనాడు, బీహార్, హర్యానా రాష్ట్రాలలోని మధురై, దర్భంగా, రేవారి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లకు ఈ హోదా కల్పించబడిందని తెలియజేశారు.

# టీటీడీకి రెండు మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన ఎం.ఎస్. సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు 45 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన రెండు బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లను విరాళంగా అందించారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం వాహనం తాళాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజే శారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ ఈ అత్యాధునిక వాహనాలు భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో కూడా క్యూలైన్ల వెంబడి ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ వాహనాలతో ఒకేసారి 03వేల మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేయవచ్చన్నారు. ఈరోజు నుండి ఈ వాహనాలను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దాతలు ప్రస్తుతం రెండు వాహనాలను విరాళంగా ఇచ్చారని, మరో వాహనం డిజైనింగ్ లో ఉన్నందున త్వరలో అందివ్వనున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రాన్స్ పోర్ట్ డిపో మేనేజర్ లక్ష్మీ ప్రసన్న, ఇన్ ఛార్జ్ డీఐ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# కమిషనరా మజకానా.. సుందర పట్టణంగా సూళ్లూరుపేట

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణం అంటేనే ప్రజలకు మొట్ట మొదటి సారిగా గుర్తుకు వచ్చేది శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ ఆలయం, రెండవది భారత దేశం గర్వించ తగిన శ్రీహరి కోట రాకెట్ కేంద్రం. మూడవది. విదేశి విహంగాల పేరుతో అత్యంత వైభవంగా జూనియర్ కళాశాల మైదానంలో 3 రోజుల పాటు జరుపు కునే ఫ్లమింగో ఫిస్టివల్, ఈ మూడు ప్రజలకు గుర్తుకు వచ్చే విధంగా సూళ్లూరుపేట మున్సిపాలిటి కమీషనర్ చిన్నయ్య పట్టణ ప్రాంతంలోని హోలీ క్రాస్ సర్కిల్ వద్ద ఐ లవ్ సూళ్లూరుపేట అనే అక్షరాలు అందరికి ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నారు దీంతో చూసిన ప్రతి ఒక్కరు వావ్ అంటూ చాలా బాగుందని సంబర పడతున్నారు. అంతే కాకుండ పర్యాటకులను ఆకట్టు కునే విధంగా చిన్న పార్కుకు శ్రీకారం చుట్టూరు దీనికి సంబంధించిన పనులు శర వేగంగా చేస్తున్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ కమీషనర్‌గా భాధ్యతలు తీసుకున్నప్పటి నుండి పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరస్కారం విషయంలో కూడ ఎక్కడా తగ్గటం లేదన్న పేరు కూడ బాగానే వినిపిస్తుంది. అంతే కాకుండ ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలకు ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తమ సిబ్బంది తో తగు చర్యలు తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉంటూ మీకు నేను ఉన్నాను. అంటూ ముందుకు సాగారు. అదే విధంగా సూళ్లూరుపేట మున్సిపాలిటికి రావసిన వివ ద రకాల 2024బి25 ఆర్థిక సంవత్సరానికి 5.07 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేసిన ఘనత కూడ కమీషనర్ చిన్నయ్యకే, అంతే కాకుండ ఆయన అనుకున్న దాన్ని సాధించాలి అంటే ఇటు మున్సిపాలిటీ అధికారులు, అటు క్రింది స్థాయి సిబ్బంది, కార్మికుల ఆలోచన ల విదనాన్ని పసి గట్టి కోపం కనబడ కుండ కొట్టకు రో .. తిట్టకురో అన్న సందంగా అనుకున్న కార్యాయాన్ని నెరవేర్చు కొంటూ ముందుకు సాగు తున్నారు.

# రైతులకు వ్యవసాయ పని ముట్లు పంపిణీ చేసిన బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ సబ్సిడీ ద్వారా రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పరికరాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అప్పుడు ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్యం రైతులు కోసం రైతుల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అని ప్రతి రైతుకు వ్యవసాయ ఖర్చు తగ్గే విదంగా వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.



# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్లు జైలు శిక్ష, రూ.6లక్షల జరిమానా

## – టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల చొప్పున జైలు శిక్ష తలా రూ.6 లక్షల జరిమానా విధిస్తూ ఎర్రచందనం ప్రత్యేక కోర్టు శుక్రవారం తీర్పువెల్లడించింది. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ చీఫ్ ఎల్.సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదై విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను పగడ్బందీగా నిరూపించి ముద్దాయిలకు శిక్ష పడేలా ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగా క్రైమ్ నెంబరు 06-2020లో కరకంబాడి బీటు,తిరుపతి రేంజి పరిధిలో పట్టుబడ్డ ప్రకాశం జిల్లాకు చెందిన చెరబోయిన వెంకటరమణ,పింజరి మహబూబ్ బాషా ఇద్దరు ముద్దాయిలు చేసిన నేరం రుజువయ్యింది. దీంతో తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహ మూర్తి ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.6లక్షల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాల మేరకు వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారులు అభినందించారు. శేషాచలం రిజర్వు ఫారెస్టులో అత్యంత విలువైన సహజ సంపద ఎర్ర చందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేసే నేరస్తులకు ఈ తీర్పు ఒక హెచ్చరికగా పని చేస్తుందని టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్ర రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం విజయవాడ విమానాశ్ర యం నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న వీరికి తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్ జనసేన నాయకులు కార్యకర్తలు పుష్ప గుచ్చం అందించి దుశాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుపతికి పయనమైయ్యారు.



# మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శుక్రవారం జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్ర యానికి చేరుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్ కు జనసేన పార్టీ పిఎసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం వెంకటగిరి మండల రైతులతో ఏర్పాటు చేసిన ముఖా ముఖి కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. యాతలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం గోదాము, రైతు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు గురించి రైతులతో మంత్రి చర్చించారు. కార్యక్రమం అనంతరం దీపం-2 పథకంలో భాగంగా తిరుపతిలోని శ్రీకృష్ణ నగర్ లో లబ్ధిదారులకు సబ్సిడీ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ లను మంత్రి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,జనసేన నాయకులు,వీర మహిళలు పాల్గొన్నారు.

# శ్రీవారి సుప్రభాత సేవలో హీరోహిన్ పూజా హెగ్డే

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ కథానాయకి పూజా హెగ్డే దర్శించుకున్నారు. వేకువజాము ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆల య అధికారులు శ్రీ వారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఆలయం వెలుపల పూజ హెగ్డే మీడి యాతో మాట్లాడుతూ శ్రీవారి దర్శనం చాలా అద్భుతంగా జరిగిందన్నారు. ఎన్నో రోజుల నుం చి శ్రీవారిని దర్శించుకోవాలని అనుకుంటూ వస్తున్నట్లు తెలియజేశారు. నేడు నా కోరిక నెరవేరిందని స్వామి వారిని కనులారా చూసే మహద్భా గ్యం కలిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆ దేవదేవుడిని దర్శించుకోవడం మరింత సంతోషంగా ఉందన్నారు. మే నెలలో తాను నటించిన రెట్రో సినిమా విడుదల కానుందని వెల్లడించారు.



# నగరిలో 27వ పంగుణోత్తర తిరు కళ్యాణ బ్రహ్మోత్సవం



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణం లో కొలువై వున్న శ్రీ కామాక్షి సమేత కరకంఠేశ్వర స్వామి ఆలయంలో 27వ పంగుణో త్తర తిరు కళ్యాణ బ్రహ్మోత్స వం ప్రారంభమైంది, దీనిని పురస్కరించుకొని ఉదయం 9 గం 10- 30 గంటల మధ్య వృషభ లగ్నం నందు ధ్వజా రోహణంతో ప్రారంభమై తదుపరి సాయంత్రము 7 గంటలకు శివపా ర్వతులు సూర్యప్రభ వాహనం మీద అధిరోహించి మాడ వీధుల్లో విహ రించారు. భక్తులు ఉభయదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీధుల్లో భక్తులు శివపార్వతిలకు హారతితో బ్రహ్మ రథం పట్టారు భక్తులపాలిటి కొంగు బంగారు మైన ఆ దేవదేవుని కృపా కటాక్షలు పొందారు.

## గీతం పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శుక్రవారం స్థానిక భవానీ నగర్‌లోని గీతంపాఠశాలలో ముందస్తుగా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చెక్క భజనలు,కోలాటం అభినయించి పండుగ వాతావరణం నెలకొల్పారు. 8వ తరగతి చదువుతున్న చిన్మయి రామాయణం లోని ఘట్టాలను హవభావాలతో నృత్య రూపంలో అభినయించి అందరినీ అబ్బురపరిచింది. ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ ఈ అధునాతన యుగంలో విద్యార్థుల్లో విలువలను పెంపొందించడానికి, రామాయణ భారత పాఠ్యాంశాలను సిలబస్ లో చేర్చడం వల్ల విద్యార్థుల్లో సత్ప్రవర్తన పెంపొందించగలమన్నారు.అంతరించిపోతున్న చెక్కభజన,కోలాటం లాంటి సాంప్రదాయ నృత్యాలను నేర్పిస్తున్నామన్నారు.పాఠశాల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులందరూ రాముని ఆదర్శంగా తీసుకొని తండ్రి మాటను జవదాటక,గురు భక్తి కల్గిన భారత పౌరులుగా ఎదగాలని కోరారు.పాఠశాల చైర్పర్సన్ పాలడుగువిజయ విద్యార్థులకు,ఉపాధ్యాయబృందానికి,తల్లిదండ్రులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నరసింహ యాదవ్ కు బ్రహ్మారథం పట్టిన కూటమి ప్రభుత్వ నాయకులు

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ ఎన్నికైన విషయం విధితమే. ఈ క్రమంలో అశేష అభిమానుల మధ్య నరసింహ యాదవ్ శుక్రవారం తిరుపతిలో భారీ ర్యాలీని చేపట్టారు. ర్యాలీలో భాగంగా ముందుగా ప్రకాశం రోడ్డు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. బాలాజీ కాలనీ నుండి తుడ మైదానం వరకు సాగిన ర్యాలీలో అడుగడుగునా కూటమి ప్రభుత్వ నాయకులు అభిమానులు నరసింహ యాదవ్ ను గజమాలలతో, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా టిడిపి తిరుపతి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని బాలాజీ కాలనీ వద్ద సత్కరించారు.అలాగే జనసేన నాయకులు కార్పొరేటర్లు నరసింహ, ఎస్కే బాబు ఆధ్వర్యంలో పూల వీధి వద్ద ఘనంగా సత్కరించగా బండ్ల వీధి వద్ద పులిగోరు మురళీకృష్ణ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అభిమానులుమానులు పాల్గొన్న భారీ ర్యాలీలో గంగమ్మ గుడి దగ్గర



అన్న రామచంద్ర యాదవ్, అన్నా రామకృష్ణ యాదవ్, అన్న అనిత యాదవ్, శంకర్ యాదవుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. తుడా మైదానం వద్ద ర్యాలీ చేరుకున్న అనంతరం మీడియాతో నరసింహ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాల కీలక పాత్ర

**- మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ**
**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే, మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, శుక్రవారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో స్వయం సహాయక పొదుపు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, ఉపాధి అవకాశాలు.., దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు పోషిస్తున్న కీలక పాత్ర..గత ఐదేండ్లతో పాటు ఈ సంవత్సరానికి సంబంధించిన వివరాలను కేంద్ర, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి తోహన్ సాహును అడిగి తెలుసుకునే ప్రయత్నం చేసారు. దీనికి సంబంధిత శాఖ సానుకూలంగా స్పందించడమే కాకుండా ..,తాను కోరిన అంశానికి సంబంధించి వివరాలను కూడా లిఖిత పూర్వకంగా అందజేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాకు వెల్లడించారు. స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలను అన్ని రకాల ఆదుకు నేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచే స్తుందని ఆయన తెలియజేశారు. మరీ ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. మహిళలను మహరా ణులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. అన్ని రకాల రాణిస్తూ.. నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.., సమాజంలో తామేంటో రుజువు చేస్తున్న.. స్వయం సహాయక పొదుపు సంఘాల ద్వారా భారత సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే ధ్యేయంతో పనిచేస్తోందన్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం సంస్కరణలు తీసుకొచ్చి చేయూతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానసపుత్రికగా కొనియాడబడుతున్న స్వయం సహాయక పొదుపు సంఘాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిన విషయమని చెప్పిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేసే దిశగా కేంద్రం ప్రభుత్వం ఈ బడ్జెట్లో కెటాయింపులు జరపడం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సితారామన్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి పండుగ : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**- నారాయణవనం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**
**- ఎమ్మెల్యేచే అభివృద్ధి పనులకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు**

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి పది నెలలు తిరగక ముందే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పండుగ వాతావరణంలో ప్రారంభమవుతున్నాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నారాయణవనం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు నారాయణవరం మండలంలోని ఎలకాటూరు రోడ్డు నుండి పాలమంగళం (దక్షిణం) ఎస్టీ కాలనీ వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డులో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బీసీ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టె నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. 11 గంటలకు నారాయణవనం లోని వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడ నుండి నారాయణవనం బాలుర జడ్పీ హైస్కూల్ వద్దకు చేరుకొని నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించిపెట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు నారాయణవనం సందు వీధి వద్ద నూతన బోరు మోటారు, మినీ ట్యాంక్ ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆది మూలం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఉవ్వెత్తున జరుగుతున్నాయని కొనియాడారు. ఇంతటి అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని, ఆయన ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా ప్రజలకు సేవచేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరుద్ర వేడుకల్లో పాల్గొన్న, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయం ఊరందూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ఆరుద్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుంచి స్వామి సోమ స్కంద మూర్తి జ్ఞానాంబికలు వెళ్లి రావడం జరిగింది. ఆరుద్ర వేడుకలకు హాజరై స్వామి అమ్మవార్ల కృపా కటాక్షాలు ఎల్లవేళలా శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలపై ఉండాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. వేద పండితులు. తెలుగుదేశం పార్టీ నాయకులు. గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా హయగ్రీవ పాఠశాల 20 వ వార్షికోత్సవం

**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్ :** నగరంలోని తేనెబండలో నిర్వహిస్తున్న హయగ్రీవ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 20 వ వార్షికోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (చుడ) చైర్ పర్సన్ కటారి హేమలతతో పాటు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది కేజీ త్రిమూర్తి, ఆయన కుమార్తె ప్రముఖ వైద్యురాలు డాక్టర్ దీక్షిత రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సోదరుడు సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చుడ చైర్ పర్సన్ కటారి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే మానవతా విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. వినయం, విధేయత క్రమశిక్షణ కలిగి ఉండడం, పరిశుభ్రత పాటించడం, మానవతా విలువలు, సృజనాత్మకతను పెంపొందించుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పాఠశాలలో 10 వ తరగతి నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల ప్రతిని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్ తదితరులు ఆవిష్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, ఆటలు, పాటల పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు, 2024 - 25 విద్యా సంవత్సరంలో ఆయా తరగతుల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. చివరిగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కాగా ఈ కార్యక్రమంలో కింగ్స్, దేవి, సాధన్, శ్రీకాంత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల కరస్పాండెంట్లు ఎస్ఎస్కె రాజా, ఎన్ఆర్ ప్రసాద్, పి రమేష్, రవి, ప్రముఖ ముతవల్లి గౌస్ బాషా, ప్రకృతి పరిరక్షకుడు నేచర్ మురళితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## శ్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో శ్మశాన వాటికలను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం బాలాజి కాలని లోని శ్మశాన వాటికను, బాలాజి కాలని, ఎల్.ఐ.సి.రోడ్డు, సంస్కృత విద్యాపీఠం, రిజర్వాయర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేష్, నరసింహ ఆచారి, హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని శ్మశాన వాటికలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రిజర్వాయర్ కాలనిలో వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పరిశుభ్రమైన నీరు సరఫరా చేయాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని పిర్యాదులు వస్తున్నాయి పరిష్కరించాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



## ఆస్తి పన్నులో 5శాతం రాయితీ : కమిషనర్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను మొత్తాన్ని ముందస్తుగా ఏకమొత్తంగా ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించిన వారికి 5 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ నెలాఖరు లోగా ఆస్తి పన్ను చెల్లించి అసలులో ఐదు శాతం రాయితీ పొందాలన్నారు. ఐదు శాతం రాయితీ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పనులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. పన్నులను నగరపాలక కార్యాలయంలోని పురుసేవ కౌంటర్ వద్ద, వార్డు సచివాలయాల్లోనూ చెల్లించవచ్చని తెలిపారు.

## రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలి.. సీఎంకు వినతి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీయం క్యాంప్ కార్యాలయంలో మండలంలోని దిరసమాల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మురళి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలం లోని గుర్రపుతోట నుండి కప్పగుంట కండ్రిగ మీదుగా పాలచురు వరకు ఉన్న అస్తవ్యస్థమైన రోడ్డు ను వెంటనే బాగుచేయాలని వారికీ వినతి పత్రం అందించారు. అదేవిదంగా నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి గుర్రపుతోట వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే చెప్పిన తీరుమారని విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంఎం విలాసం పంచాయతీ ఎం క్రిష్ణాపురం గ్రామ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ఫర్ కాలి పోతే రైతులు విద్యుత్ అధికారుల చుట్టూ తిరుగుతూ మొరపెట్టుకున్నారు. పట్టించుకోని విద్యుత్తు శాఖ అధికారులు రైతుల పంటపొలాలు ఎండిపోయిన కనికరం చూపని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షణ ఏది ఎక్కడ లోపం ప్రభుత్వం మారిన మారని యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యే వీఎం థామస్ చెప్పిన కదలిక రాని విద్యుత్ శాఖ యంత్రాంగం విద్యుత్ ట్రాన్స్ఫారం కాలిపోవడంతో వేరుశనగ వరి పంటకు నీరు కట్టలేక పంటలు ఎండిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు వెంకటేష్,

## ఎంపీడీఓపై ఫిర్యాదు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మని కలిసిన పారవోలు ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి, వైసీపీ నేతలు. గత నెల 29 వ తేదిన జరిగిన సర్వసభ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న పారవోలు సెగ్మెంట్ ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి తన కేటాయించిన సీట్ నుండి అవమానపరిచి పోలీసులు చేత బయట నెట్టేశారు. మండల ఉన్నత శాఖ అధికారుల ముందు జరిగిన అవమానం చాలా బాధాకరం అని ఎంపీడీవోపై ఫిర్యాదు చేసాము అని తెలియ జేసారు. రూరల్ పరిధిలో మహిళా ప్రతినిధికి అవమాన జరగడం చాలా బాధాకరమైన విషయం ఇలాంటి సంఘటన మరో ప్రజా ప్రజా ప్రతినిధులకు జరగకుండా ఆయనపై ఉన్నతాధికారులు కఠిన చరియలు తీసుకోవాలని కోరారు. నాకు జరిగిన అవమానంపై మహిళగా చాలా బాధపడుతున్నాను అని విచారం వ్యక్తం చేసారు.

## పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షించిన ఈఓఆర్‌డి కృష్ణవేణి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని లదిగం పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ చర్యలను కృష్ణవేణి పర్యవేక్షించారు వేసవిలో గ్రామీణ ఆరోగ్యం పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు అధికారులకు ఆమె సూచించారు. ప్రతి ఇంటి వద్ద వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను పాటించేలా ప్రజల్లో అవగాహన తేవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులందు నీటి క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేయించాలన్నారు త్రాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శి పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకాలు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారిని అర్చకులు వేద పండితులు వివిధ జలాధి పుష్పాలతో అభిషేకం ప్రత్యేక అలంకరణ గావించారు రాహుకాల సమయంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు రాహుకాల అభిషేకంలో అధిక సంఖ్యలో దంపతులు హాజరయ్యారు అనంతరం పాత కళ్యాణ కట్టలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదానానికి పలమనేరుకు చెందిన నవీన్ అతని మిత్రబృందం కూరగాయలను విరాళంగా అందించారు. ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద వర్క్‌షాప్




తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సహకారంతో భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ మేరకు సెర్ప్ ఆంధ్రప్రదేశ్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసింది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓలు)కు అవసరమైన మార్కెట్ పరిజానం, డిజిటల్ సాధనాలు వారి వ్యాపారాలను విస్తరింప చేయడానికి వ్యూహాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి సారించిందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రైవేట్ లేబుల్ కిరాణా వ్యాపారానికి సోర్సింగ్ అవకాశాలను కూడా వర్క్‌షాప్ నొక్కి చెప్పిందన్నారు. దీని వలన రైతులు, వ్యవసాయ వ్యాపారాలు జాతీయ మార్కెట్ అవకాశాలను పొందగలు గుతాయని అన్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంఎస్ఎంఈ లు, వ్యవసాయ వ్యాపారాలు, రైతు సంఘాలకు వ్యూహాత్మక మార్కెట్ అనుసంధానిత, ఇ కామర్స్ ఏకీకరణకు తోడ్పాటు అందించడం ద్వారా మద్దతు ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలోని చిన్న వ్యాపారాలు మరియు రైతులకు స్థిరమైన వృద్ధి, జీవనోపాధి కల్పన మరియు ఆర్థిక చేరికను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాలు రైతులకు మద్దతు ఇవ్వడం ఫ్లిప్‌కార్ట్ లక్ష్యంలో అంతర్భాగం అని, తాము దృష్టి సారించిన అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అన్నారు. సెర్ప్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, వ్యవసాయ వ్యాపారాలు, గ్రామీణ వ్యాపారులకు అవసరమైన సాధనాలు, పరిజానం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి పరిధిని విస్తరించడానికి, విజయం సాధించడానికి అవకాశాలను కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## దుబాయ్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ సమ్మిట్‌లో తిరుపతి యువతి



**తిరుపతిప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** దుబాంయిలో ఇటీవల మూడు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ ఉమెన్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సమ్మిట్‌లో తిరుపతికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి కుమార్తె పి కృత్తికా రెడ్డి పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోకోకోలా, మైక్రోసాఫ్ట్, అన్ లివర్, డెలాయిట్ వంటి కంపెనీలతోపాటు ఇతర కంపెనీల సీఈఓలతో వ్యాపారాల అభివృద్ధి, సక్సెస్ సాధించడం వంటి అంశాలపై కృత్తికారెడ్డి సమావేశంలో సుదీర్ఘంగా వివరించారు. సమ్మిట్ కు హాజరైన ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు కంపెనీల సీఈఓలు కృత్తికా రెడ్డి ఉపన్యాసానికి మంత్రముగ్ధులయ్యారు. అక్కడికి వచ్చిన సీఈవోలు ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల తరఫున కృత్తికా రెడ్డి ఒక్కరే హాజరు కావడం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణం. ఈమె తిరుపతిలోని భారతీయ విద్యా భవన్‌లో పదో తరగతి వరకు చదువుకున్నారు. హైదరాబాద్‌లోని బిట్స్ పిలానిలో కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎస్పీ జైన్ గ్లోబల్ మేనేజ్మెంట్, దుబాయిలో ఎంబీఏ విద్యను అభ్యసిస్తున్నారు. ఏది ఏమైనా రెండు తెలుగు రాష్ట్రాలలోని తిరుపతికి చెందిన యువతి కృత్తికా రెడ్డి ప్రపంచవ్యాప్త కంపెనీల సిఈఓల సమిట్‌లో పాల్గొని ప్రసంగించడం ఎంతో అభినందనీయమని తెలుగు రాష్ట్రాలకు చెందిన మేధావులు శాస్త్రవేత్తలు, విద్యావంతులు ప్రశంసలతో ముంచెత్తారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయనిపై మొగ్గు చూపండి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రైతులు ప్రకృతి వ్యవసాయంపై ముగ్గు చూపాలని.. డిపి య్. షణ్ముగం పిలుపునిచ్చారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సును రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో రసాయనిక ఎరువుల వినియోగానికి స్వస్థి పలకాలన్నారు. ప్రకృతిలో లభించే ఆవు పేడ, మత్రము, కాషాయాలు, ఆకులు కుళ్లింప చేయడం ద్వారా నేల సారవంతం చేసి పంటలు సాగు చేయాలని కోరారు. తద్వారా భూమి ఆరోగ్యంతో పాటు, ప్రజల ఆరోగ్యం కూడా చక్కగా ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ మోడల్, సూర్య మండలం, పేరటి తోటలు వంటి పంటలు తక్కువ ఖర్చుతో సాగు చేసుకోవచ్చునని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపి య్ పట్టాభి రెడ్డి, స్రవంతి గురుమూర్తి, పశు వైద్య అధికారి డాక్టర్ జయశంకర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీలకు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సబ్సిడీపై పలు పరికరాలు అందుబాటులో ఉన్నాయని వాటి కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని రైతులు సంప్రదించాలని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి రాఖీబా తెలిపారు. వ్యవసాయ శాఖలో ప్రస్తుతం ఎస్ఎంఏఎం పథకం క్రింద పనిముట్లు అందులో ఉన్నాయన్నారు. ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్ క్రింద 6.64 లక్షల వరకు, స్ప్రేయర్లకు 1.58 లక్షల వరకు సబ్సిడీ అందుబాటులో ఉందన్నారు. పరికరాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని ఆమె కోరారు.

## విజ్ఞాన శాస్త్రంపై విద్యార్థులకు పట్టు ఉండాలి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్థానిక సిఎన్ఆర్ పాఠశాల ప్రాంగణంలో సైన్స్ విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు గణపతి, హసన్ భాషా మాట్లాడుతూ సైన్స్ అంటే విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాలను ప్రజలకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి సి.వి. రామన్ అన్నారు. ఇతను చిన్న వయసులోనే ఎన్నో ప్రతిష్టాత్మక పరిశోధనలు చేసి తన మేద శక్తితో భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపారు అన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నౌషద్ మాట్లాడుతూ భౌతిక శాస్త్ర సూత్రాల మీద అనేక విజ్ఞాన పరికరాలైన ఉపగ్రహాలు రాకెట్ ఇంకా ఎన్నో సైన్స్ ఉపకరణాలు పనిచేస్తాయన్నారు. ప్రాథమిక వైద్యాధికారిని సంధ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సైన్స్ కు సంబంధించిన విషయాలను తెలుసుకోవాలన్నారు విజ్ఞాన శాస్త్ర జ్ఞానాన్ని సంపాదించడం వలన గొప్ప శాస్త్రజ్ఞులు తయారవుతున్నారు. బొమ్మసముద్రం జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రం పట్ల మంచి అవగాహనను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చేసిన పని సంతృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ఉపకరణాలు సందర్శించిన పలువురిని కనువిప్పు చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లోకేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాతుంబి, రోబోటిక్ ట్రైనర్ దీప, ప్రధానోపాధ్యాయురాలు సుధ, ఉపాధ్యాయులు హేమంత్ కుమార్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి జయంతికి కుప్పం నుంచి బయలుదేరిన భక్తులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** త్రైత సిద్ధాంత ఆదికర్త, ఇందూ జ్ఞానధర్మ ప్రదాత, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి జన్మదిన వేడుకలు అయిదవ తారీఖున తాడిపత్రి దగ్గర చిన్న పొడమల గ్రామంలో గల శ్రీ కృష్ణ మందిరంలో జరుగుతాయని ఇందూజ్ఞాన వేదిక సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 రాష్ట్రాల నుండి స్వామి వారి జన్మదిన వేడుకలకు 20 వేల మంది హాజరవుతున్నారని రెండు వందల మందికి పైగా భక్తులు కుప్పం నుంచి తరలివెళ్తున్నామని తెలిపారు. సర్వమతాలకు సమానంగా ఆదరించి, కుల మతాలకు అతీతంగా స్వామి వారు 200 పైగా ప్రసం గాలు, త్రైత సిద్ధాంతం మీద 100 గ్రంథాలు రచించి యోగీశ్వరుల స్వామివారు ఆధ్యాత్మిక చరిత్రలోనే సంచలనం సృష్టించారు అని తెలిపారు. సమస్త ప్రజలు ముక్తి పొంది పరమాత్మ లోనికి ఐక్యం కావాలంటే ఆ శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీతనే దారి అని, ఆ కృష్ణుడు చెప్పిన భగవద్గీతకు నిజ భావాన్ని బోధిస్తున్న అనంతపురం జిల్లాలోని తాడిపత్రి చిన్నపొడమల లో గల ప్రబోధాశ్రమం (శ్రీ కృష్ణ మందిరం)కి చేరుకొని జన్మదిన సందర్భంగా ప్రదర్శించబడే స్వామి వారి ఆత్మ జ్ఞానసందేశాన్ని విని యోగ మార్గంలో మరింత ముందుకు ప్రయాణించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో లిత్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి - ఇందూ జ్ఞాన వేదిక కుప్పం, శివరాం పురం కమిటీల అధ్యక్షులు, కృష్ణ, కృష్ణమూర్తి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్





**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు చిత్తూరు అర్బన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని గాండ్లపల్లికి చెందిన చెరువు నుంచి ప్రభాకర్ రెడ్డి లే అవుట్‌కు వాణిజ్య అవసరాల కోసం అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారని సమాచారం అందడంతో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, గాండ్లపల్లి విఆర్‌ఓ నవ్య మూడు ట్రాక్టర్లను, ఒక జెసిబిని సీజ్ చేసి మైన్స్ శాఖకు సమాచారం అందించడం జరిగిందని మీడియాకు తెలియజేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా చెరువుల నుంచి మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## నాటు సారా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** నాటు సారా విక్రయిస్తున్న మహిళలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ కేతనపల్లిలో నాటు సారా విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చింది వెంటనే సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఈ దాడిలో అదే గ్రామానికి చెందిన నాగజ్యోతి శివకుమార్లు విక్రయిస్తుండగా నాగజ్యోతిని అదుపులోకి తీసుకోగా శివకుమార్ పరారు అయ్యాడు ఆమె నుంచి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు కాగా పరారీలో ఉన్న శివకుమార్ పై గతంలోనూ నాటు సారా కేసులు ఉన్నట్లు తెలిపారు.

## జిల్లా విద్యా శిక్షణ సంస్థలో అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్య శిక్షణ సంస్థ డైట్ లెక్చరర్లు, సీనియర్ లెక్చరర్‌గా ఫస్ట్ కండిషన్ పై, డిప్యూటేషన్ పై, పనిచేయుటకు ఆసక్తి గల గవర్నమెంట్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, మేనేజ్మెంట్ పాఠశాలల్లో పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారుల, దగ్గర నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించిన తర్వాత విధిగా మాన్యువల్ అప్లికేషన్ మరియు సంబంధిత మార్కుల జాబితాను హెడ్మాస్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఆఫీస్ డివైఈవో, జిల్లా విద్యాశాఖ కార్యాలయం డీఈవో, ధ్రువీకరణలతో డైట్ కళాశాల ప్రధానాచార్యులకు సమర్పించవలెను 10 4 2025 వరకు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ కార్వేటినగరం నందు కనబరిచిన లెక్చరర్, సీనియర్ లక్చర్లు ఖాళీ పోస్టులు అర్హత కలిగిన పోస్టులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సీనియర్ లెక్చరర్ 3,4,2,2,1, తెలుగు తెలుగు కో స్కాలర్షిప్ కార్యకలాప విభాగం, ఇంగ్లీషు విభాగం, గణిత విభాగం, ఈ వి ఎస్ శాఖ, సైన్స్ విభాగం, హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ సైన్స్ విభాగం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించగలరు.

## వైష్ణవీ మాతకు విశేష పూజలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పుద్ధిపట్లలో వెలసిన స్వయంభు వైష్ణవి మాతకు విశేష పూజలు నిర్వహించారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకరాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము అలంకరణ గావించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులకు ఆలయ నిర్మాణ దాత వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు అందించారు.

### అనుమతి లేని ఇసుక లారీ సీజ్ : ఇద్దరు అరెస్ట్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని సీజ్ చేసినట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఎస్సై వివరాలు మేరకు శుక్రవారం గొల్లమడుగు వద్ద తనిఖీలు చేస్తుండగా తమిళనాడుకు వెళ్తున్న టీఎన్ 18 ఎయు 2228 నెంబరు గల ఇసుక లారీని తనిఖీ చేయక ఎటువంటి అనుమతులు పర్మిట్లు లేకపోవడంతో సీజ్ చేసామన్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజా, రాము నిందితులను అరెస్టుచేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నరసింహ యాదవ్‌కు ఘనంగా సన్మానం

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** గొల్ల నరసింహ యాదవ్‌ని కె.వి.బి పురం మండల టీడీపీ సీనియర్ నేతలు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్ మరియు సర్పంచ్ దొరబాబు నాయుడు ఆధ్వర్యంలో నేతలు గజమాల, శాలువాలతో సత్కరించారు ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్‌ని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. విజయవాడలో తన ప్రమాణస్వీకారం మహోత్సవం ముగించుకొని మొదటిసారి తిరుపతికి వచ్చిన సందర్భంగా స్వాగతం పలికి భారీ ఎత్తున ర్యాలీతో తిరుపతి తుడా ఆఫీస్ వెనుక వున్న కచ్చపి ఆడిటోరియం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మండల ప్రధాన కార్యదర్శి లోకనాథం నాయుడు, పార్లమెంట్ పలేకరి సంఘ కన్వీనర్ వెంకటకృష్ణయ్య, నాగరాజు, సర్పంచ్ రవి రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మస్తాన్, శ్రీనివాసులు, ఐటీడీపీ ఇంచార్జి అఖిల్ మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ మునికృష్ణ, తెలుగు యువత హరి యాదవ్, బాల, సత్యమూర్తి, చందు తదితర నేతలు పాల్గొన్నారు.



# ఖరీఫ్ వార్షిక ప్రణాళిక వ్యవసాయ సాగుకు సంసిద్ధం కండి

### – వ్యవసాయ శాఖ ఏ డిఏ ఉమామహేశ్వరి



**పెనుమూరు, మేజర్ న్యూస్:** ఖరీఫ్ వార్షిక ప్రణాళిక వ్యవసాయ సాగుకై పగడ్బందీగా నిర్వహించాలని, సమగ్రమైన సమాచారాన్ని సేకరించాలని చిత్తూరు డివిజన్ ఏడిఏ ఉమామహేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఖరీఫ్ వార్షిక ప్రణాళిక పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమగ్రమైన వార్షిక ప్రణాళిక ప్రకారం ఖరీఫ్ సీజన్లో ఏ ఏ పంటలు సాగు చేస్తే సులభతరంగా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు ఆచరించాలని సూచించారు. పిఎండిఎస్ వేసుకోవడం వల్ల భూమి సారవంతం అవుతుందని పశువులకు పశుగ్రాసం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తేనే మానవ మనుగడ సాధ్యమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభిస్తాయని భావితరాలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఎన్ ఎఫ్ ఏ కవిత మాట్లాడుతూ 2025 వార్షిక ప్రణాళిక ఎలా చేయాలి, ప్రభుత్వ సూచనలు మోడల్ వేయడం, విత్తన కిట్లు తయారు చేసి రైతులకు ఇవ్వడం వంటి అనేక విషయాల మీద సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం ఏపీఎం చిరంజీవి మాట్లాడుతూ ఖరీఫ్ వార్షిక ప్రణాళిక సర్వేకి, ప్రకృతి వ్యవసాయం చేయడానికి మహిళా సంఘాలు,మహిళా రైతులు ఉద్యమంలా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హనుమంతు, లక్ష్మీ, సుధాకర్ నాయుడు ,హరికృష్ణ గౌతమి మనమ్మ హేమ అనిల్ కుమారి వెంకటేష్, వ్యవసాయ శాఖ అధికారులు ఢిల్లీ ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్‌ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మిడిపూడి దశరదా చారి తిరుపతి నరసింహ యాదవ్ కలిశారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ అయిన శుభ సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఆర్గనైజన్స్ సెక్రటరీ అయినటువంటి వజ్రం కిషోర్ బాబు. తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి అధ్యక్షులు చింత గింజల సునీల్ పాల్గొన్నారు.



## నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన టిడిపి నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయితీ కొత్తూరు, రామాపురం గ్రామాల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు స్థానిక టిడిపి నాయకులు పరిష్కారం చూపారు. వేసవికాలం ప్రారంభంలోనే గ్రామంలో నీటి ఎద్దడి ప్రారంభమై, ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వారు తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారం చూపే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీటి సరఫరా చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని అమలు చేస్తూ శుక్రవారం నాటి నుండి గ్రామ పరిధిలో ట్యాంకర్ల సాయంతో నీటిని ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ అధ్యక్షులు మునిరత్నం, బూత్ ఇంచార్జి బీరప్ప, బి ఎల్ ఎ రామప్ప, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.త

## వక్ఫ్ సవరణల బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



**గూడూరు, మేజర్‌న్యూస్:** వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతి రేకంగా జామియా మజిద్ (పెద్ద మజీద్) నూర్ మజీద్ (చిన్న మజిద్) ల వద్ద సి.పి.యం నాయకులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఈ చట్టం ఆస్తులు కబ్జా చేయడానికి తప్ప ఆస్తులు అభివృద్ధికి కాదని ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేన తో సహా మరికొన్ని పార్టీలు తమ ప్రయోజనాలకై బలపరచాయన్నారు. ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని, వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేసినట్లు పేర్కొన్నారు. ఈ చట్టం కారణంగా మజిదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయని, సి.పి.యం పార్టీ తో సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, గూడూరు సి.పి.యం.సీనియర్ నాయకులు టి వెంకటరామిరెడ్డి, గూడూరు సి.పి.యం. పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జోగి. శివకుమార్, నాయకులు బి.వి. రమణయ్య, పామంజి మణి, బి. చంద్రయ్య, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్ యాక్టర్ సుధాకర్ జన్మదిన వేడుకలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన ఫోక్ యాక్టర్ పి సుధాకర్ 26వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పంచిపెట్టారు. సినిమా యాక్టర్ కనకవ్వతో సరదాగా సెల్ఫీ తీసుకోవడం జరిగింది. సుధాకర్ స్నేహితులు, మిత్రులు కుటుంబ సభ్యులు, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విషతుల్యమైన ఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల కేంద్రంలోని డానియల్ చిల్డ్రన్స్ హోమ్ విద్యార్థులు విషతుల్యమైన ఆహారం తీసుకుని అస్వస్థతకు గురైనారు. గురువారం రాత్రి మిగిలిన ఆహారాన్ని శుక్రవారం ఉదయం అల్పాహారంగా ఇవ్వడంతో 11 మంది విద్యార్థులు అస్వస్థత గురైనారు. నిర్వాహకులు వెంటనే చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. నిర్వాహకులు నిర్లక్ష్యంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాత్రి మిగిలిన బిర్యానిని ఉదయాన్నే అల్పాహారంగా విద్యార్థులకు అల్పాహారం కింద వడ్డించినట్లు తెల్సింది. సమాచారం అందుకున్న సబ్‌కలెక్టర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం నలుగురు విద్యార్థులను గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## న్యాయ విజ్ఞాన సదస్సు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ గారి ఆదేశాల మేరకు పలమనేరు పట్టణ ప్రాంతంలో ఉన్న కిండర్ కేర్ చిల్డ్రన్స్ స్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఇందులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్ మాట్లాడుతూ పిల్లకు ఉన్న హక్కుల గుర్చి, వారి ఆరోగ్యం గూర్చి ఆరతీశారు. వారికీ అందిస్తున్న భోజన, వసతులు గురించి తెలుసుకున్నారు. పిల్లలకు న్యాయ పరంగా ఏదైనా సహాయం కావాలంటే ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సయ్యద్ మొహిద్దీన్, స్కూల్ సిబ్బంది,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకుడు మృతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేపీ అగ్రహారం పంచాయతీ అమ్మోరు గుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి ఆకస్మాత్ మరణించడం. మండలం పార్టీ ప్రెసిడెంట్ చంగల్రాయ్ యాదవ్,మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబానికి అండగా ఉంటామనితెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారని ఇతని సేవలు మరో లేవని తెలిపారు. ఇతను మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయుడు రాజా మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్ధన్ రాజు, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై యువత నాయకుడు రమేష్, బూత్ కమిటీ అధ్యక్షుడు సురేష్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయత్రిలో వైభవోపేతంగా పాదపూజ మహెూత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణం లోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తల్లిదండ్రుల పాదపూజ మహెూత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పాఠశలలో విద్యార్థులు తల్లిదండ్రులకి పాదపూజ చేసి, తల్లిదండ్రుల దగ్గర ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మన సనాతన ధర్మం లో పాదపూజ, పాద నమస్కారం తల్లిదండ్రుల చుట్టు ప్రదక్షిణలు చేయడం గొప్ప విశిష్టత కలిగిన మహాకార్యం అన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు మస్తాన్బీ , సుప్రజ, రజిని, భవాని, సుప్రియ, నసీరా, యామిని, ధనశ్రీ, ఝాన్సీ, సమ్రిన్, హరిత, ఉమ, జ్యోతి,శ్రీహరి, రఫీ, రాఘవయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు నివాళి..

**తిరుపతి, (ప్రెస్ క్లబ్ ), మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే విగ్రహానికి యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్ తెలుగుదేశం పార్టీ నేతలు గజపూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం తిరుపతిలోని ఒక ప్రైవేట్ ఆడిటోరియంలో నరసింహ యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే, నందమూరి తారక రామారావు విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ నేతలు పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. ఓపెన్ టాప్ లారీలో నరసింహ యాదవ్ పార్టీ నేతలు ప్రజలకు అభివాదం చేసుకుంటూ ర్యాలీగా ఆడిటోరియంకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుష్పా వతి యాదవ్, టిడిపి రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు, పార్టీ నాయకులు సుబ్బు యాదవ్, రామారావు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫుడ్ అధికారుల తనిఖీ

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్లు శుక్రవారం తిరుపతిలోని ప్రభుత్వానికి సంబంధించిన మహిళా మెటర్నటీ హాస్పిటల్, ఎస్ వి ఆర్ ఆర్ రూయ హాస్పిటల్ క్యాంటీన్ నందు రోగులకు సరఫరా చేస్తున్న ఫుడ్ క్యాంటీన్ నందు తినే ఫుడ్ ను, అలాగే ఫ్రూట్స్ మార్కెట్ నందు కొన్ని షాపులు తనిఖీ చేసి కొన్ని పళ్ళను, తనిఖీ చేసి హైదరాబాద్ ల్యాబ్ కు పంపించడం జరిగింది.



# వక్ఫ్ బిల్ 2025 కు మద్దతు పై అపోహలు వద్దు

## – జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్



**కోట, మేజర్ న్యూస్:** లోక్ సభ, రాజ్యసభ లలో బుధవారం , గురువారం లలో పాసైన వక్ఫ్ బిల్లు2025 పై అపోహలు వద్దని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జలీల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ 2025 బిల్ కు కూటమి ప్రభుత్వం మద్దతు పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ విశేషం గా కృషి చేస్తుందన్నారు. 2014 -19 లో ఎన్డీఏ భాగస్వామ్యంతో ఉన్నపుడు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కొరకు చంద్రబాబు నాయుడు విశేషంగా కృషి చేశారన్నారు. ఆ క్రమంలో నేడు కేంద్ర ప్రభుత్వంతో కూటమి ప్రభుత్వంలో భాగంగా, ముస్లింల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని వక్ఫ్ బిల్లో చంద్రబాబు నాయుడు సూచించిన సవరణలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన మూడు సవరణ లు ముస్లింల కు మేలు చేస్తాయ న్నారు. వక్ఫ్ బోర్డ్ కమిటీలో ముస్లిమేతరులకు జె పి సి స్థానం కల్పించగా దాని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింలకు మాత్రమే స్థానం ఉండాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. రెండో సవరణలో భాగంగా వక్ఫ్ ఆస్తుల నిర్ధారణలో జె పి సి జిల్లా కలెక్టర్కు తుది అధికారం ఇవ్వగా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం నియమించే హయ్యర్ ర్యాంకింగ్ అథారిటీ ఉన్న అధికారం ఉండాలని రెండవ సవరణ సూచించరన్నారు. డిజిటల్ పత్రాలు సమర్పించేందుకు ఆరు నెలల సమయాన్ని ప్రతిపాదించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఈ మూడు సవరణలు దేశంలోని ముస్లిం మైనార్టీలకు ఎంతో మేలు చేకూర్చేవని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా ముస్లిం మైనారిటీలకు అండగాఉంటుందన్నారు. తెలుగుదేశంటీడీపీతోనే ముస్లింమైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ముస్లింల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తుచేశారు. 2025-2026 బడ్జెట్ లో మైనారిటి ల సంక్షేమానికి రూ.2,902 కోట్లు కేటాయించారన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వము మైనారిటీలకు బడ్జెట్లో 2900 కోట్లు కేటాయించలేదన్నారు. ఈ బడ్జెట్ నిధులతో మసీదులు, శ్మశాన వాటికలు మరియు ఇతర వక్ఫ్ ఆస్తుల నిర్మాణం, మరమ్మత్తు మరియు నిర్వహణ కోసం %ూ్రా% వక్ఫ్ బోర్డుకు రూ. 1 కోటి కేటాయింపులు లభించాయన్నారు. మతపరమైన సంక్షేమం కోసం, %ూ్రా% హజ్ కమిటీకి రూ. 15 కోట్లు,హజ్ యాత్ర ఖర్చులను వసతి, రవాణా, వైద్య శిబిరాలు మరియు యాత్రికులకు అవసరమైన ఇతర సేవలు కు ఈ బడ్జెట్ నిధులు ఉపయోగపడతాయి అన్నారు.బడ్జెట్‌లో కొంత భాగాన్ని విజయవాడలో కొత్త హజ్ హౌస్ నిర్మాణం కోసం కూడా కేటాయించారన్నారు.విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీమ్ కింద కేటాయించడం జరిగిందన్నారు.మస్జీద్, ఈద్గా మరమ్మత్తుల కోసం జిల్లాకు 2.5 కోట్ల చొప్పున నిధులు ఖర్చుచేసినట్లు పేర్కొన్నారు. మసీదుల్లో పనిచేసే ఇమాంలకు ఒక్కొక్కరికి రూ. 5వేలు, మౌజనలకు రూ. 4వేలు చొప్పున గౌరవవేతనం అందించడం జరుగుతుందన్నారు.

అంతేకాకుండా రాష్ట్రంలో సుమారు 14,590 ఎకరాల వక్ఫ్భూములు అన్యాక్రాంతం కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం కాపాడిందని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు.కార్పొరేషన్ ద్వారా హితోధికంగా నిధులు విడుదల చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. పెళ్లికానుక, రంజాన్ తోఫా,కానుకలిచ్చారని గుర్తు చేశారు. ముస్లింల హక్కుల పరిరక్షణ కోసం చంద్రబాబు నాయుడు ఎందాకైనా పోరాడుతార న్నారు. ముస్లిం మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబు నాయుడుకి అండగా ఉండారన్న అక్కశు తోనే ప్రతిపక్ష పార్టీ ముస్లింల భావోద్వేగాలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ మైండ్ గేమ్ రాజకీయాలను ముస్లింలు తిప్పి కొడతారు అన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి గతంలోనూ నేడు తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలందరూ తెలుగుదేశం పార్టీ వెంటే నడుస్తున్నారని పేర్కొన్నారు.

# శ్రీకాళహస్తి పెన్షనర్స్‌కు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పెన్షనర్స్ భవనంలో శుక్రవారం పెన్షనర్స్ డేను శ్రీకాళహస్తి రిటైర్డ్ ఉద్యోగులు సంఘం అధ్యక్షులు వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చాగనం ట్రష్టి మరియు చైర్మన్ చాగనం గౌరీ శంకర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు మించిన మహాభాగ్యం లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను సేవలను అభినందించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చేస్తున్న సేవలను 50 వేల రూపాయలు విరాళాలండి పెన్షనర్స్ అధ్యక్షులు వెంకయ్య అందించారు. మా సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తర్వాత రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సభాముఖంగా డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి ఏర్పాటు చేయాలన్నారు. ఐ ఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్లో ఉన్న డి.ఏలను అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రహిత నగదు రహిత వైద్య చికిత్సలను అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్‌లో అవకాశం కల్పించాలన్నారు. తగ్గించిన అదనపు పెన్షన్లను యధావిధిగా 10 15% ఇవ్వాలన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా కార్యక్రమానికి మాజీ పాలకమండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను బహుకరించారు. 25మందికి సన్మానించి జ్ఞాపకలను బహుకరించారు. జిల్లా రాష్ట్ర నాయకులకు కూడా సాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ సహాయ అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి పివి ప్రసాద్, కోశాధికారి వెంకటరమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాయ అధ్యక్షులు గురు రాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరామనాయుడు, మహబూబ్ బాషా, కోశాధికారి సిద్దయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, జేఏసీ చైర్మన్ చెంచురత్నం, ముఖ్య అతిథులు జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యదర్శి వెంకటేశ్వర్లు, చెంగల్ రాయులు, చంద్రశేఖర్లు, రిటైర్డ్ ఉద్యోగులు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తొట్టంబేడు ఏర్పేడు, బుచ్చినాయుడు కండ్రిగ, కె.వి. బి. పురం, తిరుపతి పెన్షనర్లు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వేణుగోపాల్ స్వామి ఆలయం ఆర్చి పక్కన ఉన్న నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయంగా 18 మెట్ల స్వామివారి మెట్లు నిర్మాణానికి రూ.18,000 వితరణగా మర్రి ప్రభాకర్ కుటుంబ సభ్యులు అందజేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు.

# ద్రౌపది అమ్మవారి ఊరేగింపు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలం శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల వారి విగ్రహాలకు శుక్రవారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ప్రతి ఏడాది ఏప్రిల్ మాసంలో ద్రౌపతి అమ్మవారి ఉత్సవాలను నిర్వహించడం పరిపాటి. ఇందులో భాగంగా ఆలయ కమిటీ మహాభారతం యజ్ఞానికి ముందు ఉత్సవ విగ్రహాలను గ్రామాల్లో ఊరేగించడం ఆనవాయితీగా ఉంచుకుని విగ్రహాలను ఊరేగించారు.

